

## నేటి సూక్తి

ఎదుటివారిలో తప్పులు
వెదకడమే పనిగా పెట్టుకుంటే
బంధువులూ స్నేహితులూ
ఎవరూ మిగలరు.


విజన్ ఆఫ్ ద పీపుల్

శుక్రవారం 3 ఫిబ్రవరి 2023


## శుష్క వాగ్దానాలు.. శూన్య హస్తాలు...

'బడ్జెట్ అంటే కేవలం అంకెలు.. సంఖ్యలు మాత్రమే కాదు. అది దేశ ప్రజల జీవన ప్రమాణాలు. వారి దైనందిన జీవితాలను ప్రభావితం చేసే అతి కీలకమైన పద్దు...' ఆర్థిక నిపుణులు, విశ్లేషకులు పదే పదే చెప్పే మాట ఇది. అంటే జనం జీతాలు, భత్యాలు, వాటిపై వేసే పన్నులు, ధరలు తదితరాంశాలతో మిళితమై అనునిత్యం వారి జీవనంపై ప్రభావాన్ని చూపేదే బడ్జెట్. ఈ క్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం పార్లమెంటుకు సమర్పించిన 2023-24 ఆర్థిక సంవత్సరపు పద్దు మాత్రం పేదలు, సామాన్యులు, మధ్య తరగతి ప్రజలు, వేతన జీవులకు ఊరట కలిగించకపోగా వారి నడ్డి విరగ్గొట్టేదిగా ఉంది. హిడెన్ బర్గ్ నివేదికలు బయటి కొచ్చినా అలాంటి వాస్తవాలను పట్టించుకోకుండా ఇది మోడీ స్నేహితులైన సంపన్నుల కోసమే రూపొందించిన బడ్జెట్ అని చెప్పేందుకు ఎలాంటి సంశయమూ అక్కర్లేదు. ఇదే సమయంలో ఇది ఫక్తు ఎన్నికల కోణంలో ప్రవేశ పెట్టిన ఒక రాజకీయ పద్దని మాత్రం చెప్పక తప్పదు. ముఖ్యంగా మరో మూడు నెలల్లో నిర్వహించబోయే కర్నాటక అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత వచ్చే ఏడాది నిర్వహించాల్సిన పార్లమెంటు ఎలక్షన్లను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను సమర్పించారనేది సుస్పష్టమవు తున్నది. అంతేతప్ప కరోనా సమయంలో ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయిన ప్రజలకు ఊరటనిచ్చేందుకు గానీ, పెరుగుతున్న ధరల అదుపునకుగానీ ఈ బడ్జెట్‌లో ఎలాంటి చర్యలూ తీసుకోకపోవటం గమనార్హం.ఇకఆంధ్ర ప్రదేశ్ కోణంలో ఈ బడ్జెట్‌ను పరిశీలించి నప్పుడు...రాష్ట్రానికి 'శుష్క వాగ్దానాలు- శూన్య హస్తాలే...' మిగిలాయి తప్ప ఒక్కటంటే ఒక్కటీ ఉపయోగపడేది లేదు. గత ఎనిమిదిన్నరేండ్లుగా 'మాకు చాలినన్ని నిధులివ్వండి మొర్రో...' అంటూ సర్కారు వినతులు, విజ్ఞప్తులు చేసినా ప్రధాని మోడీ కనుసన్నల్లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలమ్మ కనీసం కనికరం చూపలేదు. చివరి సారిగా సమర్పించిన పూర్తిస్థాయి పద్దులోనూ విభజన హామీల్లోని ఏ ఒక్కదాని గురించీ పట్టించుకోలేదు.పోలవరం,రైల్వే జోన్ ల ఊసే లేదు.రాష్ట్రం లోని వెనుకబడిన ప్రాంతాలు, జిల్లాలకు హక్కుగా ఇవ్వాల్సిన రూ.1,350 కోట్ల గురించి చెప్పకుండా మరోసారి మొండి చేయి చూపారు. ఇదే సమయంలో కర్నాటక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అక్కడి వెనుక బడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రూ.5,300 కోట్లను విత్త మంత్రి కేటాయించటం గమనార్హం. మరోవైపు వస్త్రాలపై విధించిన జీఎస్టీ, నేతన్నలకు భారంగా మారిన నేపథ్యంలో... దాన్ని ఎత్తేయాలంటూ కోరినప్పటికీ నిర్మలమ్మ దయ చూపకపోవటం బాధాకరం. ఇవన్నీ ప్రత్యక్షంగా ఆంధ్రాకు నష్టం చేకూర్చిన అంశాలు కాగా... పరోక్షంగా రాష్ట్రంలోని పేదలు, రైతులు, కార్మికులపై ప్రభావం చూపే అనేకాంశాలు బడ్జెట్‌లో దాగున్నాయి. ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్‌లో రూ.89,400 కోట్లను కేటాయించగా, ఈసారి రూ.60 వేల కోట్లకు ఆ నిధులను కుదించారు. . పేదల ఆహార భద్రత కోసం గత పద్దులో రూ.2,87,194 కోట్లను కేటాయించగా... ప్రస్తుత బడ్జెట్‌లో ఆ కేటాయింపులను రూ.1,97,350 కోట్లకు తగ్గించారు. ఇది రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదల నోటికాడి బువ్వకు ఎసరు పెట్టనుంది. పదిహేనో ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం... ప్రతిపాదించారు. ఆ తర్వాత ఆ కేటాయింపులను రూ.15,026 కోట్లకు సవరించినట్టుగా ప్రస్తుత బడ్జెట్‌లో పేర్కొన్నారు. గ్రామీణ స్థానిక సంస్థలకు రూ.46,513 కోట్లను కేటాయించి...

# తెలుగు చిత్రసీమ 'కత్తి'



**తాడేపల్లి లక్ష్మీకాంతరావు నవంబర్ 16, 1923న జన్మించారు. మరణం మార్చి 22, 2009. ప్రసిద్ధ తెలుగు సినిమా నటుడు కాంతారావు నల్గొండ జిల్లా కోదాడ మండలం గుడిబండ గ్రామంలో జన్మించాడు. తెలుగు సినిమా రంగములో అనేక సాంఘిక, జానపద మరియు పౌరాణిక పాత్రలు ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీ రంగ ప్రవేశం చేశారు.**

ఈయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 2000లో రఘుపతి వెంకయ్య అవార్డు ప్రధానం చేసి సత్కరించింది. ఇతను మొత్తం 400పైగా చిత్రాలలో నటించాడు. రామారావు, నాగేశ్వరరావులకు సమకాలి కులుగా కొన్ని సందర్భాలలో వారితో సమానమైన గుర్తింపు పొందారు. దాసరి నారాయణరావు మాటల్లో 'తెలుగు చలనచిత్రసీమకు రామారావు, నాగేశ్వరరావులు రెండు కళ్ళైతే, వాటి మధ్య తిలకం వంటివారు కాంతారావు'. ఆయన నిర్మాతగా సప్తస్వరాలు, గండర గండడు, ప్రేమ జీవులు, గుండెలు తీసిన మొనగాడు, స్వాతి చినుకులు.

**మరణం:** 2009 మార్చి 22న ఆయన కేన్సర్ వ్యాధిమూలంగా హైదరా బాద్‌లోని యశోద హాస్పిటల్‌లో రాత్రి గం.9:50ని॥లకు కన్నుమూశారు.

ఎన్.టి.ఆర్‌తో పరిచయం కావడం కాంతారావుకు కెరీర్ పరంగా ఎంతో మేలు చేసింది. హెచ్.ఎం.రెడ్డి ఆఫీసులో కాంతా రావుని చూసిన రామారావు తన 'జయసింహ' చిత్రంలో తమ్ముడి పాత్రనిచ్చి ప్రోత్సహించారు. మొదట ఆ పాత్రకు నాగేశ్వరరావుని, తర్వాత జగ్గయ్యని అనుకున్నారు. ఆ చిత్రంలో నటిస్తున్నప్పుడు కాంతారావుకి ఎన్నో సలహాలు ఇచ్చి, ఆయన భవిష్యత్తుకి కారకులైన వారిలో ఎన్టీఆర్ ముఖ్యులు. 'జయసింహ' చిత్రంలో అన్నదమ్ములుగా నటించిన రామారావు, కాంతారావు, ఆ తర్వాత నిజజీవితంలో కూడా అన్నదమ్ములుగా మెలిగారు.

'సీతారామకల్యాణం'లో నారద పాత్రను కాంతారావుకి ఇచ్చి, కామెడీ చేయించి ఆ పాత్రకొక కొత్త ఒరవడి ఏర్పరిచారు రామారావు, 'లవకుశ'లో మొదట లక్ష్మణ పాత్రకు కాంతారావుని ఎన్నుకున్నారు. అయితే ఆ తర్వాత ఆయన్ని తొలగించాలని ప్రయత్నాలు జరిగినప్పుడు రామారావు అడ్డుపడి ఆ పాత్రను కాంతారావే పోషించాలని నిర్మాతకు గట్టిగా చెప్పారు. ఆ పాత్రను అత్యద్భుతంగా పోషించి, నాటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధా కృష్ణన్ నుంచి జాతీయ బహుమతి అందుకున్నారు కాంతారావు. రామారావు, కాంతారావు కలిసి ఎన్నో పౌరాణికాలల్లో రామారావు కృష్ణుడి వేషం వేస్తే కాంతారావు నారదుడిగా నటించేవారు. శ్రీకృష్ణ పాత్రలో ఎన్టీఆర్‌కి సాటి మరెవ్వరూ లేరు. 'వీరాభిమన్యు' చిత్రంలో కాంతారావు అర్జునుడిగా, రామారావు కృష్ణు డిగా నటించారు. అందులో బృహన్నల ఘట్టం ఉంది. అప్పటికే 'నర్తనశాల' చిత్రంలో బృహన్నలగా నటించిన పేరు తెచ్చుకున్నారు ఎన్టీఆర్. అందుకే ఆ పాత్రకి 'నేను తగుదునా లేదా' అని కాంతారావు సందిగ్ధంలో పడితే అప్పుడు రామారావు, 'ఇది చిన్న ఇన్‌సిడెంట్ మాత్రమే. కాబట్టి నాట్య భంగిమ కంటే నడకలో స్త్రీత్వం చూపిస్తే చాలు' అని సలహా ఇచ్చారు.

కాంతారావు జానపద చిత్రాల హీరోగా ముద్రపడినా, ఆయన సాంఘిక చిత్రాలలో కూడా నటించారు. 'శభాష్ రాముడు'లో చిన్నపాత్రను, 'శాంతినివాసం'లో సెకండ్ హీరో పాత్రను ఇచ్చి కాంతారావు సాంఘిక చిత్రాలకు కూడా పనికివస్తారు అని నిరూపించారు దర్శకుడు సి.ఎస్.రావు. సాంఘిక చిత్రాలలో 'శాంతినివాసం, రక్తసంబంధం' వంటి చిత్రాలు ఆయనకు మంచి పేరు తెచ్చాయి. దాదాపు 500 చిత్రాలలో నటించిన కాంతారావు 'ప్రేమజీవులు, సప్త స్వరాలు, గుండెలు తీసిన మొనగాడు, స్వాతిచినుకులు' చిత్రాలను నిర్మించారు. అయితే ఆయన చిత్ర నిర్మాణం కలసి రాలేదు. ఆర్థికంగా ఎంతో నష్టపోయారు. కాంతారావు, ఎన్టీఆర్, అక్కినేని సరసన నిలబడిన హీరో, అయినా ఆయన పట్ల సినిమా పరిశ్రమ ఒక నిర్లక్ష్యవైఖరిని అవలంబించి ందని అప్పుడప్పుడు కాంతారావు బాధపడుతూ ఉండేవారు. తాను సినిమాలలో పరిస్థితులను బట్టి పాధ్రాన్యత లేని పాత్రలు వేసినా, తారాగణంలో తన పేరుకి తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడం ఆయనకు చాలా బాధను కలిగించింది. నటునిగా తన గతం తెలిసినా కానీ, ఇలా నిర్లక్ష్య వైఖరిని ఎందుకు అవలంభిస్తున్నారో తనకు అర్థ కావడంలేదని ఆయన బాధపడిన సందర్భాలు, స్వయంగా ఓ ఇంటర్వ్యూలో తన మనోగతాన్ని నాతో పంచుకున్న నాతో పంచుకున్న సందర్భం కూడా ఉంది. రాజభవనం వంటి సొంత ఇల్లు అమ్ముకోవాల్సి వచ్చింది. అవసరం కొద్ది చిన్నా చితకా పాత్రలు వేయాల్సివచ్చింది. హైదరాబాద్‌లో అద్దె ఇంట్లో ఉన్న ఆయన సినిమాల్లోనూ, టీవీ సీరియల్స్‌లోనూ ప్రాధాన్యత ఉన్న, ప్రాధాన్యత లేని వేషాలు వేస్తూ శేషజీవితం గడిపారు.







# పురావైభవసాక్షి...సాంచి







బౌద్ధమతానికి పుట్టినిల్లయిన భారతదేశంలో బౌద్ధస్తూపాలకు యునెస్కో వంగి వంగి సలాములు చేసింది. మధ్యప్రదేశ్‌లోని సాంచి స్థూపంతో సహా చాలా స్థూపాలు, బౌద్ధ విహారాల్ని ప్రపంచ వారసత్వ సంపదలుగా ప్రకటించి, వాటిని గౌరవించింది. అన్నిటిలోకీ ఉత్కృష్టమైన సాంచి స్థూపం మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉంది. ఆ రాష్ట్ర రాజధాని భోపాల్‌కి ఈశాన్యంగా 46 కిలోమీటర్ల దూరంలో బెస్‌నగర్, విదిషాలకు పది కిలోమీటర్ల దూరాన రాయ్‌సేన్ జిల్లా నగర పంచా యతీలో ఉంది. సాంచిలో ఒకటి కాదు, అనేక బౌద్ధ స్థూపాలున్నాయి. క్రీస్తు పూర్వం 3వ శతాబ్దం నుంచి క్రీస్తుశకం 12వ శతాబ్దం వరకూ నిర్మించబడిన అనేక బౌద్ధ స్థూపాలకు ఇది నిలయం. ప్రపంచదేశాలకు చెందిన బౌద్ధయాత్రీకులకు ఇది అతి ముఖ్యమైన సంద ర్శనా స్థలం. ఇక్కడి ప్రధాన స్థూపం చుట్టూ ఉన్న తోర ణాలు ప్రేమ, శాంతి, విశ్వా సం, సాహసాలకు ప్రాతి నిథ్యం వహిస్తున్నాయి. దీన్ని క్రీస్తుపూర్వం 3వ శతాబ్దానికి చెందిన అశోక చక్రవర్తి నిర్మించాడు. దీని కేంద్ర భాగంలో అర్థగోళాకారం లోని ఇటుకలతో కట్టిన కట్ట డంలో బుద్ధుడి అస్థికల్ని ఉంచారు. అందుకే బౌద్ధ యాత్రీ కులంతా సాంచి సందర్శనకు అత్యంత అధిక ప్రాధాన్యత ఇస్తారు. బుద్ధ దేవుని అస్థికలున్న కట్టడానికి పై భాగాన ఛత్రం ఉంది. గొడుగు వంటి ఈ నిర్మాణం అత్యున్నత శ్రేణి నమూనా. బుద్ధుని అస్థికలకు గొడుగు పట్టే మర్యాదాపూర్వకమైన సాంప్రదాయంతో దీన్ని నిర్మించారు. సాంచి అన్న పదం సంస్కృతం, పాళీ పదమైన సాంచ్ నుంచి పుట్టి ఉంటుందని పరిశోధకుల అంచనా. సాంచ్ అంటే కొలవడం అని అర్థం. అయితే హిందీలో సాంచ్ అంటే అర్థం రాతి మూసలు.

సాంచి చరిత్ర భారతదేశం మీదకు పలుసార్లు దండెత్తినవారిలో కొందరు సాంచి స్థూపాన్ని క్రీస్తుపూర్వం రెండవ శతాబ్దంలో కొంత మేరకు ధ్వంసం చేసేశారు. శృంగ వంశానికి చెందిన పుష్యమిత్ర శృంగుడి హయాంలో ఈ వినాశనం జరిగి ఉంటుందని అంచనా. పుష్యమిత్రుడే మూలస్థూపాన్ని ధ్వంసం చెయ్యగా అతడి కుమారుడు అగ్నిమిత్రుడు మళ్లీ దాన్ని పునర్నిర్మించాడని కొందరు భావిస్తున్నారు.







(సశేషం)

# జంతువులతో జరభద్రం



- డిపిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్, సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబుఈ భూమి మీద మానవుని మనుగడ ప్రారంభించి నప్పటి నుండి నేటి వరకూ మనిషి జంతువుల మీద పక్షుల మీద అనేక అవసరాల నిమిత్తం ఆధారపడ్డాడు అనగా గుడ్లు పాలు, ఇలా వాటి మాంసము వాటి చర్మం ఇలా అనేక ఉపయోగాలు మానవుడికి ఉన్నాయి, మూగ జీవాల పెంపకం లో అవగాహనతో పాటు అప్రమత్తత కూడా అవసరము, అదే సమయంలో అనేక వ్యాధులు కూడా జంతువుల నుండి పక్షుల నుండి మనుషులకు సంక్రమిస్తాయి అందులో అవి ఏవి అనగా టీబీ ,ఆంత్రాక్స్, ప్లేగు ,బర్డ్ ,ఫ్లూ, స్వైన్ ఫ్లూ వ్యాధి , బ్రూసెల్లోసిస్ వంటి వ్యాధులు వలన ప్రపంచంలో ఐదు మిలియన్ల జనం జూనోసిస్ వ్యాధుల వల్ల చనిపోతున్నారు జంతువుల నుండి మనుషులకు వచ్చే వ్యాధులను జూనోసిస్ వ్యాధులని ప్రతి సంవత్సరము జూలై 6న పశు వైద్య నిపుణులు ఈ జూనోసిస్ వ్యాధులను గురించి అవగాహన సదస్సు పెట్టి అనేక మందికి జంతువులను ఎలా పెంచాలి వాటి వలన వచ్చే వ్యాధులు నివారణ చర్యలు జాగ్రత్తలు గురించి తెలియజేస్తారు ఎక్కువగా పెంపుడు జంతువులతో మానవుడు పూర్తిగా కలిసి ఉండడం వల్ల అనేక వ్యాధులు వస్తాయి.జంతువుల నుండి మనుషులకు వచ్చే వివిధ వ్యాధులు, వివిధ రకాలు బాక్టీరియా, వైరస్ లేదా పరాన్నజీవులు ఫంగస్ అలాగే మిక్సిడ్ ఇన్ఫెక్షన్స్ మొదలగునవి., లూయీ పాశ్చర్ 1885 సంవత్సరంలో రాబిస్ వ్యాక్సిన్ కనుగొన్నాడు దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఈ జూనోసిస్ డే జూలై 6న జరుపుతారు. మనిషి అవగాహన లేకుండా పెంపుడు జంతువులను పెంచకూడదు ఈ జూనోటిక్ వ్యాధులు రాబిస్ అత్యంత ప్రమాదకరమైన ప్రాణాంతకమైన వ్యాధి, కుక్కల వలన గజ్జి , రాబిస్ వ్యాధి వచ్చును అలాగే పిల్లులు వలన వాటి వెంట్రుకల వలన ఎక్కువ ఎలర్జీ అనగా రొంప ,దగ్గు, ఆయాసం వచ్చును గొర్రెలు మేకలు వంటి గడ్డి తినే జంతువుల నుండి ఆంత్రాక్స్ వచ్చును, మూగ జీవాల పెంపకం లో అత్యంత జాగ్రత్తఅవసరము పశుపక్ష్యాదులతో మెలిగే పశువైద్యులు, రైతులు, పెంపుడు జంతువులతో సన్నిహితంగా ఉండే వారికి ఎక్కువగా ఈ వ్యాధులు వస్తాయి ,ఆధునిక సమాజంలో ప్రతి ఇంటిలోను ఈ పెంపుడు జంతువులు ఆరోగ్యం విషయంలో జాగ్రత్త తీసుకోకపోతే మన ప్రాణాలకు ముప్పు తప్పదు, ముఖ్యమైన జాగ్రత్తలు ఏమనగా ఈ పెంపుడు జంతువులకు రెండు మూడు రోజులకు ఒక సారి స్నానం చేయించాలి ,పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేయించాలి, ఎప్పుడు జంతువులతో